క్లుప్తంగా

ఘనంగా మాతమ్మ కొలుపు



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం అబ్బాబట్ల పల్లెలో సోమవారం మాతమ్మ తల్లి కొలుపు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తొట్టంబేడు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి హాజరై పూజలు చేశారు. అగ్నిగుండంలో కట్టెలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పుట్టం బాలిరెడ్డి, మాతయ్య, బాలసుబ్రహ్మణ్యం, వెంకటస్వామి, దత్తు, ఎర్రయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు.. ఐదుగురిపై కేసు

ఏర్పేడు: భార్యను భర్త, కుటుంబ సభ్యులు వేధించిన ఘటనలో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి సోమవారం రాత్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు..మండలంలోని జంగాలపల్లెకు చెందిన దాస రాధ, రాజులకండ్రిగకు చెందిన మణితో 12 ఏళ్ల క్రితం వివాహమైంది. ఏడాదిపాటు కాపురం సజావుగా సాగింది. అనంతరం భార్యపై అనుమానంతో మణితో పాటు కుటుంబ సభ్యులు మునెమ్మ, చిన్నసుబ్బయ్య, బాబు, లక్ష్మి రాధను వివిధ రకాలుగా వేధింపులకు గురిచేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేశారు.

అంకురార్పణ పూజలు



చక్రేశ్వరస్వామి ఆలయంలో ..

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాయ అనుబంధ చల్లేశ్వరస్వామి, చక్రేశ్వరస్వామి ఆలయాల్లో మహా కుంభాభిషేకం పురస్కరించుకుని సోమవరం శాస్త్రోకంగా అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ, గత పుష్కరకాలంలో ఆలయాలు కుంభాభిషేకానికి నోచుకోలేదన్నారు. అనుబంధ ఆలయాలకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగానే మహా కుంభాభిషేక పూజలకు శ్రీకారం చుట్టామన్నారు. పాలకమండలి సభ్యులు, అధికారులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



కుమారిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు: పిచ్చాటూరుకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు త్యాగరాజు సతీమణి కుమారి(47) తీవ్ర అనారోగ్యంతో చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెన్నైలోని ఆసుపత్రికి వెళ్లారు. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, కైలాసనాధకోన ఆలయ మాజీ చైర్మన్ బత్తల భాస్కర్ యాదవ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్‌కు..

శ్రీకాళహస్తి: పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలోని సచివాలయ కన్వీనర్ కరుణాకర్ రెడ్డిని సోమవారం శ్రీకాళహస్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వయ్యాల కృష్ణారెడ్డి పరామర్శించారు. ఆయన రోడ్డు ప్రమాదానికి గురై కొంతకాలంగా తన నివాసానికే పరిమితయ్యారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలే లక్ష్యం



మాట్లాడుతున్న రఘురామయ్య

శ్రీకాళహస్తి: ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు జిల్లా ఉప విద్యాశాఖాధికారి రఘురామయ్య అన్నారు. సోమవారం ఊరందూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతికి అమలు చేస్తున్న పథకాలు, విద్యారంగంలో తీసుకొచ్చిన మార్పులను వివరించారు. మనబడి, నాడు- నేడు, జగనన్న ఆణిముత్యాలు.. ఇత్యాది వాటి గురించి డీవైఈఓ వివరించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నాడు-నేడు అదనపు తరగతి నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే బీవీ పురం, రాచగున్నేరి ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓలు భువనేశ్వరి, బాలయ్య, ప్రధానోపాధ్యాయులు రాజకుమారి, లింకస్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ దేవిప్రియ, ప్రదీప్ కుమార్, ప్రసాద్, ప్రజా ప్రగతి ట్రస్ట్ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్, హెచ్ఎం క్రిష్టయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కుప్పయ్య, సుజాత, నాదముని శెట్టి, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజానికి కృషి

రేణిగుంట: డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండి యువత బంగారు భవితకు బాటలు వేసుకోవాలని రేణిగుంట డీఎస్పీ భవ్య కిషోర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని సోమవారం రేణిగుంట పట్టణ ప్రధాన వీధుల్లో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, ఇటీవల కాలంలో యువత చెడుమార్గాల వైపు పయనిస్తూ భవిష్యత్తును అంధకారం చేసుకుంటోందన్నారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్నట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను ఆమె వివరించారు. కార్యక్రమంలో రేణిగుంట అర్బన్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో..

శ్రీకాళహస్తి: డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేద్దామని శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు అన్నారు. పట్టణంలోని ఎంజీఎం కళాశాల, పాఠశాల ఆవరణలో సోమవారం మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆర్డీఓ మాట్లాడుతూ, డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలై భవిష్యత్తును అంధకారం చేసుకోరాదని, ఒక లక్ష్యం నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలన్నారు. డీస్పీ భీమారావు, ఎంజీఎం గ్రూప్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, 1వ పట్టణ సీఐ అంజయాదవ్, రూరల్ సీఐ అజయ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్ వీఎస్‌రత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిరత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఏర్పేడు: పాపానాయుడుపేటలో విద్యార్థుల మానవహారం

పాపానాయుడుపేటలో..

ఏర్పేడు: యువత, విద్యార్థులు మత్తుకు బానిసలు కారాదని ఏర్పేడు సీఐ శ్రీహరి అన్నారు. మండలంలోని పాపానాయుడుపేటలో మానవహారం, అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ లలిత, పాపానాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితాలు బుగ్గి

శ్రీకాళహస్తి: మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితాలు బుగ్గి అవుతాయని మహిళా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ నరసింహారావు అన్నారు. కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ దీనదయాల్, అధ్యాపకులు వాణి, సాహిత, మాలతి, రేవతి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పూడి హైస్కూలులో..

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): మండలంలోని పూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఎస్ఐ రాఘవేంద్ర అవగాహన కల్పించారు. యువత క్షణికానందం కోసం డ్రగ్స్‌కు బానిసలు కారాదని, బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. పూడి హెచ్ఎం శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: యువత మాదక ద్రవ్యాలకు దూరమై బంగారు భవిష్యత్తు వైపు పయనించాలని ఎస్ఐ నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఏఎస్ఐ షణ్ముగం, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీసిటీలో..

శ్రీసిటీలోని ఇసుజు పరిశ్రమలో నిర్వహించిన అవగాహన సదస్సులో స్థానిక హైటెక్ పోలీస్ స్టేషన్ సీఐ భాస్కర్, శ్రీసిటీ సెక్యూరిటీ హెడ్ రమేష్ మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, నివారణ చర్యల గురించి వివరించారు. మాదక ద్రవ్యాల రవాణాను నియంత్రించేందుకు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఐ అరుణ్‌కుమార్ రెడ్డి, ఇసుజు వైస్ ప్రెసిడెంట్ సెంథిల్, హెచ్‌ఆర్ హెడ్ ప్రదీప్, విదేశాంగ వ్యవహారాల హెడ్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదని పుత్తూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ కోరారు. సోమవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీసులు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. సీఐ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, హెచ్ఎం గిరి ప్రకాష్ మాట్లాడారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం విద్యార్థులు, టీచర్లతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

నాగలాపురంలో..

నాగలాపురం మండల కేంద్రంలో విద్యార్థులతో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎస్ఐ హనుమంతప్ప మాట్లాడారు. పోలీస్ స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ చేశారు. ఎస్ఈబీ సీఐ విశ్వేశ్వర్ రావు, అధ్యాపకులు వేలాయుధం, హెడ్ కానిస్టేబుల్ హనీఫా, సాయి, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక జెడ్పీ హైస్కూలు విద్యార్థులతో ఎస్ఐ మంజునాథరెడ్డి ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ రవీంద్రనాథ్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.






రేణిగుంట: ర్యాలీలో డీఎస్పీ భవ్య కిషోర్, శ్రీకాళహస్తి : మాట్లాడుతున్న ఆర్డీఓ రామారావు, శ్రీకాళహస్తి :ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు, తొట్టంబేడు : మాట్లాడుతున్న ఎస్ఐ రాఘవేంద్ర






శ్రీసిటీ ఇసుజు పరిశ్రమలో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న సీఐ భాస్కర్, వరదయ్యపాళెంలో.., పిచ్చాటూరులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సీఐ, ఎస్ఐ, బుచ్చినాయుడుకండ్రిగలో..

టెన్త్ టాపర్లకు నగదు ప్రోత్సాహకాలు



దాతను సన్మానిస్తున్న విద్యార్థులు

నారాయణవనం: మండలంలోని పాలమంగళం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు పూర్వ విద్యార్థి బాలాజి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. సోమవారం మధ్యాహ్నం హెచ్ఎం మనోహరి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. 578 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిన జ్యోత్స్నకు రూ.12వేలు, 575 మార్కులతో 2వ స్థానంలో నిలిచిన జ్ఞానప్రసన్నకు రూ.10వేలు, 546 మార్కులు పొందిన హర్షితకు రూ.8వేలను తన తల్లి చేతుల మీదుగా బాలాజి అందజేశారు. బాగా చదివి స్కూలుకు, గ్రామానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. భాస్కర్ తల్లిని పాఠశాల తరపున శాలువ కప్పి హెచ్ఎం, టీచర్లు సన్మానించారు.

వృద్ధురాలిని ఢీకొన్న పోలీసు వాహనం



గాయపడిన సరోజమ్మ

సత్యవేడు: పోలీసు వాహనం ఢీకొనడంతో వృద్ధురాలు గాయపడిన సంఘటన సత్యవేడులో చోటుచేసుకుంది. వివరాలు..పోలీస్ స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం పోలీస్ వాహనాన్ని వెనుకకు తీస్తున్న క్రమంలో రోడ్డుపై వస్తున్న మదనంబేడుకు చెందిన వృద్ధురాలు సరోజమ్మను ఢీకొంది. గాయపడిన ఆమెను పోలీసులు స్థానిక కమ్యూనిటీ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఆమెను తిరుపతికి రెఫర్ చేశారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



కాట్రకాయలగుంటలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

- 'గడప గడపకు మనప్రభుత్వం'లో ఎమ్మెల్యే బియ్యపు మధునూదన్‌రెడ్డి

ఏర్పేడు: పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలో కాట్రకాయలగుంట, ఎస్సీ కాలనీ, కృష్ణంపల్లెలో సోమవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. గ్రామాల్లోని 305 కుటుంబాలను కలిశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆయా గ్రామాల ప్రజలు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాల మంజూరు చేయాలని, మురుగునీటి కాలువలు నిర్మించాలని, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందని, అర్హత ఉన్నా కేవలం ధృవీకరణ పత్రాలు లేవనే కారణంతో లబ్ధిపొందలేని ప్రజలకు అవసరమయ్యే పత్రాలను అందివ్వాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమన్నారు. ఏ పథకం లబ్ధి పొందాలన్నా వలంటీర్లకు తెలియజేస్తే వారే దరఖాస్తు చేస్తారని లేదా సమీప వార్డు సచివాలయానికి వెళ్లి తగిన ధృవపత్రాలు అందజేస్తే సరిపోతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, ఎంపీపీ గీత, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు సర్పంచ్ రాజ్యలక్ష్మి, కో-ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గురవారెడ్డి, ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, పార్టీ మండల అధికార ప్రతినిధి మునికృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు కూనాటి రమణయ్య, మునిరత్నంరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కిరణ్ నాయుడు, గోవర్ధన్‌రెడ్డి, నారాయణ, హరి,పోలయ్య, వెంకటకృష్ణారెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, వేలాయుధంరెడ్డి, లోకనాథరెడ్డి, హరీష్, రాజేష్, చిరంజీవి, నాగమణి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ హరిబాబు

రేణిగుంట: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించేందుకు నోడల్ టీములు కృషి చేయాలని రేణిగుంట ఇన్‌చార్జి ఎంపీడీవో హరిబాబు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమ నిర్వహణపై కార్యాచరణ సమావేశం సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన 11అంశాలపై అవగాహన కల్పించారు. ఇళ్ల వద్దకే వెళ్లి అర్జీలు స్వీకరించి, డిజిటల్ అసిస్టెంట్ ద్వారా అంశాలను నమోదు చేయించి సత్వరమే ఆయా ధ్రువీకరణ పత్రాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రేమ్ కుమార్, ఈఓపీఆర్‌డీ వెంకటరత్నమ్మ, ఎంఈఓ ఇందిరాదేవి, సీడీపీఓ కృష్ణమంజరి తదితరులు పాల్గొన్నారు.

స్పందన ఎక్కడ?

శ్రీకాళహస్తి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి తహసీల్దార్ కార్యాలయంలో నీరుగారుస్తున్నారనే విమర్శలున్నాయి. సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించాల్సి ఉండగా శ్రీకాళహస్తి తహసీల్దారు కార్యాలయంలో అధికారులు, సిబ్బంది అందుబాటులో లేరు. కలెక్టర్ కార్యాలయంలో సైతం ప్రతి సోమవారం స్పందనలో ఒక డెస్క్ ఏర్పాటు చేసి మధ్యాహ్నం వరకు కలెక్టర్ అర్జీలు స్వీకరిస్తారు. అనంతరం సిబ్బంది అర్జీలు తీసుకుంటున్నారు. అయితే శ్రీకాళహస్తి కార్యాలయంలో స్పందన డెస్క్‌పై సోమవారం రెవెన్యూ సిబ్బంది టిఫిన్ క్యారియర్లు ఆరబెట్టుకుని ఉండడం కనిపించింది. దీనిపై తహసీల్దార్‌ను వివరణ కోరగా మధ్యాహ్నం వరకు తాను కలెక్టరేట్‌లో ఉన్నానని తెలిపారు. అర్జీదారులు తమ వినతులను కార్యాలయంలో అందజేశారని తెలిపారు. అయితే ఎన్ని అర్జీలు అందాయన్నది తెలియదని సమాధానమిచ్చారు.



స్పందన బోర్డు వద్ద రెవెన్యూ సిబ్బంది క్యారియర్లు

నాడు-నేడు పనుల పరిశీలన

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని నాడు-నేడు రెండవ విడత పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష ఏపీఓ గోపాల్ ఆదేశించారు. సోమ వారం ఆయన కల్లివెట్టు జెడ్పీ హైస్కూలులో నాడు -నేడు 2వ విడత భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, మండలంలో నాడు-నేడు మొదటి విడతలో 27 పాఠశాలల్లో రూ. 5 కోట్లతో పనులు పూర్తయ్యాయని, రెండవ విడత విడతలో రూ.6 కోట్లతో 22 పాఠశాలల్లో పనులు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్ఓలు ధనంజయ సారథి, రుక్మాంగద, ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యువశ్రీ మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియామకం



శామ్యూల్

సత్యవేడు: గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా శామ్యూల్ ఎంపికయ్యారు. ఆదివారం విజయవాడలోని ఏపీ ఎన్జీవో భవన్‌లో సచివాలయాల ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు జానీ పాషా సమక్షంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సత్యవేడు మండలానికి చెందిన శామ్యూల్ ఎన్నికయ్యారు.

వైభవంగా పరాశరేశ్వరస్వామి కల్యాణం

నారాయణవనం: టీటీడీ అనుబంధ చంపకవల్లీ సమేత పరాశరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో సోమవారం రాత్రి దేవేరులకు వైభవంగా ఆర్జిత కల్యాణాన్ని నిర్వహించారు. అలాగే అశ్వవాహనాన్ని ఉత్సవమూర్తులు అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు ఉదయం ఆలయంలో నిత్య పూజా కై ంకర్యాలు, అభిషేక పూజలు, స్నపన తిరుమంజనం ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు అయ్యప్ప భజన మందిరంలో చంపకవల్లీ, పరాశరేశ్వరస్వామికి శాస్త్రోక్తంగా ఆర్జిత కల్యాణాన్ని నిర్వహించారు. పాల్గొన్న దంపతులకు తీర్థ ప్రసాదాలు, వస్త్ర బహుమానాన్ని అందజేశారు. స్థానిక ఆలయాల డిప్యూటీ ఈఓ దేవేందర్, ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ ఏకాంబరం, ఆలయ అధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్, జమేదార్ రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'మత్స్యయంత్ర ఛేదన'

శ్రీకాళహస్తి: చెన్నైరోడ్డులోని శ్రీకాళహస్తీశ్వరాయ అనుబంధ శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం మత్స్యయంత్ర ఛేదన కార్యక్రమం నిర్వహించారు. ద్రౌపదీ స్వయంవరం సందర్భంగా అర్జునుడు మత్స్యయంత్రాన్ని ఛేదించడం భారతగాథ. ఈ ఘట్ట ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. అర్జునుడి ఉత్సవమూర్తికి అభిషేకాల అనంతరం విశేషంగా అలంకరించి చప్పరాలపై అధిష్టించారు. పురవీధుల్లో ఊరేగుతున్న స్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఆలయ అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సర్వేలో పాల్గొనండి

- ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే ఆదిమూలం పిలుపు

పిచ్చాటూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన జగనన్న సురక్ష సర్వేలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం నాగలాపురం మార్కెట్ యార్డు ఆవరణలో స్థానిక నాయకులతో ఆయన సమావేశమై మాట్లాడారు. ఈ నెల 30 వరకు గ్రామ వలంటీర్లు వారి పరిధిలోని ఇళ్లకు వెళ్లి ప్రజలకు జగనన్న సురక్ష గురించి అవగాహన కల్పించి, వారికి ఏయే సర్టిఫికెట్లు కావాలో నమోదు చేయాలన్నారు. జూలై 1నుంచి షెడ్యూల్ మేరకు సచివాలయాల్లో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు, సవరించిన ఆధార్ కార్డులను అందజేస్తారన్నారు. ఇందులో గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు కీలకపాత్ర పోషించాలన్నారు.



సుమన్ కుటుంబానికి రూ.5 లక్షలు మంజూరు పత్రాన్ని అందజేస్తున్న చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

మృతుని కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

నాగలాపురం మండలం టీపీ పాళెంకు చెందిన సుమన్ అదే గ్రామంలోని ప్రభుత్వ మద్యం షాపులో సూపర్‌వైజర్‌గా పని చేస్తూ గత ఏడాది విద్యుత్ షాక్‌కు గురై మరణించారు. మృతుని కుటుంబ పరిస్థితిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఆ శాఖ సీఎండీ సంతోష రావు దృష్టికి తీసుకెళ్లగా రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా విడుదల చేశారని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే నాగలాపురం ఏపీ ఎస్‌పీడీసీఎల్ కార్యాలయంలో మనీషా అనే యువతిని కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ను ఎమ్మెల్యే మనీషకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అపరంజిరాజు, రైతు సలహా మండలి చైర్మన్ చిన్నదొరై, వైఎస్ఆర్‌టీయూసీ నియోజకవర్గ చైర్మన్ ఎస్ఎం సురేష్, నాయకులు శ్యామ్, ఉదయ్ కుమార్ రెడ్డి, సురేష్ రెడ్డి, దేశప్పన్, మగేష్, అర్పుదం, తేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన



తొట్టంబేడు : జగనన్న సురక్షపై అవగాహన కల్పిస్తున్న సచివాలయ సిబ్బంది



దాసుకుప్పం సచివాలయం వద్ద మాట్లాడుతున్న ఎంపీడీఓ

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): మండలంలోని గుండేలిగుంట సచివాలయంలో సోమవారం జగనన్న సురక్షపై వలంటీర్లకు వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి వలంటీర్ ఇంటింటికీ వెళ్లి అర్హత ఉన్ననూ పథకాల లబ్ధి పొందని వారిని గుర్తించి వారికి వచ్చేలా చూడాలన్నారు. జగనన్న సురక్షలో 11రకాల సర్టిఫికెట్లు ఎలాంటి రుసుం లేకుండా ఇస్తారన్నారు. అలాగే వైఎస్సార్ బీమా చేయడంలో తిరుపతి జిల్లాలో 3వ స్థానంలో గుండేలుగుంట సచివాలయం ఉందని, అమ్మఒడి మండలంలో మొదటి స్థానంలో ఉన్నట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌బాబు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: మండలంలోని ఆమందూరు సచివాలయంలో వలంటీర్లు, గృహ సారథులకు జగనన్న సురక్షపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి మునికృష్ణారెడ్డి మాట్లాడారు. వెల్ఫేర్ అసిస్టెంట్ ఆనంద్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సత్యవేడులో..

సత్యవేడు: మండలంలోని దాసుకుప్పం సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంపై వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు సోమవారం ఎంపీడీఓ చంద్రశేఖర్ అవగాహన సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రవిరెడ్డి, ఎంపీటీసీ బాలయ్య, ఏఓ రమణకుమార్, శివయ్య రెడ్డి, ఈఓపీఆర్డీ మునిరవి కుమార్, వీఆర్ఓ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.